ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 11
పేజీలు : 3

మంగళవారం, జులై 29, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# స్థానిక ఎన్నికలకు సిద్ధం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి: దండి సురేష్.**




**టీ మీడియా, జూలై 28,కొణిజర్ల:**
స్థానిక ఎన్నికల్లో పోరుకు సిపిఐ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేశ్ తెలిపారు. సోమవారం కొణిజర్ల మండల కేంద్రంలోని దొండపాటి వెంకయ్య భవన్ లో వెంపటి పరశురాములు అధ్యక్ష తన జరిగిన సిపిఐ మండల సమితి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పార్టీ శ్రేణులు అహర్నిశలు కష్టపడటం కోసం సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కమ్యూనిస్టులు ఎక్కడ ఉన్నారని, వారి పని అయిపోయింది అని అన్నవారికి గత అసెంబ్లీ ఎన్నికల్ల ఫలితాలే నిదర్శనమని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని గద్దె ఎక్కించటంలో సిపిఐ ఘనణీయమైన పాత్ర పోషించిదని గుర్తు చేశారు. అదే సందర్భంలో ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో మిగతా 3లో

# ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ





- **యూరియా కొరత లేదు**
- **ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాలి**
- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా,జులై28,సింగరేణి(కారేపల్లి) :**
కారేపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల ప్రాంగణమంతా కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు. స్కూల్ ఆవరణంలో చెత్తాచెదారం, అపరిశుభ్రత నెలకొనడంపై ప్రధానోపాధ్యాయుడి ప్రశ్నించారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లు, పుస్తకాలు, విద్యార్థుల యూనిఫామ్, క్రీడా సామాగ్రి నిల్వ ఉంచే గదులను పరిశీలించి వసంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ప్రతిభను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి రుచి, నాణ్యత పై అడిగి తెలుసుకున్నారు.

**యూరియాకు కొరత లేదు**

యూరియా కొరత లేదని రైతులు అత్రుతపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోసైటీ కార్యాలయంలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. యూరియా నిల్వను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. యూరియాపై రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియా అందుబాటులో ఉంచటం జరుగుతుందని రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. యూరియాపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఏవో బట్టు అశోక్‌కుమార్‌ను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావు కు సూచించారు.

**ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. కారేపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడారు. గ్రామాల్లో అందిస్తున్న సేవలను అడిగితెలుసుకున్నారు. సీజన్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఎంఈవో జయరాజు, ఎస్సై బ్కెరు గోపి, వైద్యాదికారి సురేష్, ఏవో బట్టు అశోక్‌కుమార్, ఆర్ఐ నర్సింహరావు, ఏఈ నరేందర్ తదితరులు పాల్గన్నారు.



## ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లలో మాలలకు అన్యాయం

- **అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం**

**టి మీడియా,జులై 28,ఖమ్మం బ్యూరో:**
ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లలో మాలలకు అన్యాయం జరిగింది అనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించి అమలు చేయాలి దాసరి శ్రీనివాస్ నాయకత్వం లో కలెక్టర్ కి సోమవారం వినతి పత్రం అందచేసారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా 2011లో జనాభా లెక్కలు తీసుకోవడంతోపాటు, సరైన ఎంపిరికల్ డేటా తీసుకోకుండా జస్టిస్ షమిమ్ అక్తర్ ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా, ఎస్సీలను కులాల వారీగా వర్గీకరించి మాలలతో పాటు పాటు మరో 25 కులాలను గ్రూపు మూడులో చేర్చి 5% రిజర్వేషన్ కల్పించడం జరిగింది ఈ 5% కూడా విద్య,ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ అందకుండా రోస్టర్ విధానాన్ని రూపొందించినారు గ్రూప్ ఒకటి అత్యంత వెనుకబడిన కులాలు 15,ను ఉంచి వారికి 1% రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. వీరికి కేటాయించిన రోస్టర్ పాయింట్ 7.గ్రూప్ రెండు మాదిగ, మాది అనుబంధ కులాలు 18, ను ఉంచి వారికి 9% రిజర్వేషన్ కేటాయించగా వీరికి రోస్టర్ పాయింట్లు2,16,27,47,52,66,72,87,97 గా ఉన్నాయి.

గ్రూప్ మూడు మాల, మాల అనుబంధ కులాలు 26,ను ఉంచి వారికి 5% రిజర్వేషన్ కేటాయించగా రోస్టర్పాయింట్లు22,41,62,77,91 గా ఉన్నాయి.ఈ అసంబంద్ధ రోస్టర్ విధానం ద్వారా మాల, మిగతా 25 కులాలు ఉన్న గ్రూప్ మూడులో ఉన్న వారికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఉదాహరణకు మొన్న శాతవాహన యూనివర్సిటీ ఇచ్చిన నోటిఫికేషన్లో ఎస్సీలకు మొత్తం 6 పోస్టులు కేటాయించగా, మొత్తం 15% లో 5%గా ఉన్న మాల మాల అనుబంధ కులాల వారికి 2 పోస్టులు కేటాయించవలసి ఉండగా ఒక్క పోస్ట్ కూడా కేటాయించ బడిందంటే ఈ రోస్టర్ విధానంలో ప్రభుత్వఇష్టంగా ఉందనేది అర్థమవుతుంది. నిజానికి గ్రూప్ ఒకటి లోని అత్యంత వెనుకబడిన కులాలకు 2 వ రోస్టర్ కేటాయించవలసి ఉండగా 7 వ రోస్టర్ కేటాయించడం జరిగింది. గ్రూప్ రెండు లోని మాదిగ, మాదిగ అనుబంధ కులాల వారికి 7 వ రోస్టర్ ను కేటాయించడం జరిగింది. గ్రూప్3 మాల, మాల అనుబంద కులాలకు 16వ రోస్టర్ పాయింట్లను కేటాయించడం తోపాటు మిగతా రోస్టర్ పాయింట్లను కూడా సవరించ గలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు అదేవిధంగా దళితుల జనాభా ప్రకారం ఇచ్చిన హామీ మేరకు 18% రిజర్వేషన్ ను వెంటనే పెంచాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించి అమలు చేయాలన్నారుఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులుదాసరి శ్రీను జిల్లా నాయకకులుగాదారి బాబుచింతపల్లి వెంకటేశ్వర్లుజమ్మి వీరబాబుగందమళ్ళ ఆంజనేయులునార్మల గోపినాథ్కాస్మొల్లా నరసింహారావు పాల్గొన్నారు.

## భారీ యంత్రాలను ప్రారంభించిన జిఎం



**టి మీడియా, జూలై 28,పినపాక ప్రతినిధి:**
ట్రాక్టర్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన 75 టన్నుల టైర్ మౌంటెడ్ హైడ్రాలిక్ భారీ క్రేన్, విలువ 4.41 కోట్ల రూపాయలు, బిఈఎంఎల్ బ్యాక్ హెచ్ ఓ హైడ్రాలిక్ షోవేల్ విలువ 4.91 కోట్ల రూపాయలు భారీ యంత్రాలను సింగరేణి యాజమాన్యం కొనుగోలు చేసి మణుగూరు ఏరియా పి కె ఓ సీ -2 కి కేటాయించగా, సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పికేఓసి సైట్ ఆఫీస్ నందు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, మణుగూరు ఏరియా అవసరాన్ని గుర్తించి యాజామాన్యం భారీ క్రేన్ మరియు భారీ షావేల్ ను కేటాయించడం మనకు వృత్తి పరంగా అదనపు శక్తి చేకూరినట్టు అయిందని. వాటిని జాగ్రత్తగా వాడుకుంటూ,వాటి నిర్ణీత జీవిత కాలాన్ని మించి వినియోగించుకునేలా నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిన భాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఐదువేళ్ళు కలుస్తేనే చేతికి గట్టి పట్టు దొరికినట్లుగా, కార్మిక శ్రమశక్తి, అధికారుల మేధాశక్తికి, యాంత్రిక శక్తి కలిస్తేనే లక్ష్య సాధన సులువవుతుందన్నారు. ఇదో గొలుసు కట్టు ప్రక్రియ అని, ఎవరి వల్ల ఎక్కడ లోపం జరిగినా, దాని ప్రభావం ఉత్పత్తి లక్ష్యాని దెబ్బ తీస్తుందన్నారు. యంత్రాల వినియోగంలో అధికారుల పర్యవేక్షణ అనునిత్యం కొనసాగాలని, ఇలాంటి భారీ యంత్రాలు నడిపేందుకు సీనియర్స్ కే తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి , ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి టి.లక్ష్మీపతి గౌడ్ , ఏ ఎస్ ఓ వెంకట రామారావు, ఏజికఎం(ఐఈ) సిహెచ్.రాంబాబు , డిజిఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, డిజిఎం(సివిల్) జి. శివ ప్రసాద్ , ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు , ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్ , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ , ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణం రాజు , మేనేజర్ పికేఓసి -2 సురేశ్ , సేఫ్టీ అధికారి పికేఓసి లింగ బాబు , ఎస్ఈ(ఈ%డ%ఎం) సతీశ్ , సీనియర్ పర్సనల్ అధికారి డి. నరేశ్ , ఇతర అధికారులు, ఫిట్ సెక్రెటరీ. సూపర్వైజర్లు, ఓసి-2 డంపర్ సెక్షన్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## షటిల్ ఆడుతూ గుండెపోటుతో కుప్పకూలి..

**టి మీడియా, జూలై 28, తల్లాడ :**
ఇటీవల కాలంలో గుండెపోటు మరణాలు ఎక్కువ అవడంతో ఆందోళనకు గురిచేస్తున్నాయి. వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల దగ్గర్నుంచి పెద్ద వాళ్ల వరకు గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. అప్పటి వరకు ఎంతో ఉల్లాసంగా కనిపించిన వారు క్షణాల్లోనే విలవిల్లాడుతూ కుప్పకూలుతున్నారు. ఆసుపత్రికి తరలించే లోపే తుదిశ్వాస విడుస్తున్నారు.తాజాగా నాగోల్ లో విషాదం చోటుచేసుకుంది. ఓ 25 ఏళ్ల యువకుడు షటిల్ ఆడుతూ గుండెపోటుతోకుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న కొందరు యువకులు సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకుండా మిగతా 3లో

## ఇందిరమ్మ ఇళ్ల అనర్హులను తొలగించండి

**కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**

**టి మీడియా, జులై28,మధిర:**
మండలంలోని గ్రామాలలో అర్హులను మినహాయించి అనర్హులకు ఇల్లు కేటాయించడంపై ఆగ్రహించిన గ్రామస్తులు అనర్హులకు ఇచ్చిన ఇళ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంపాడు దెందుకూరు గ్రామస్తులు ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గుడ్డిగా వ్యవహరిస్తుందని. లబ్ధిదారులను విస్మరించి ధనవంతులకు పక్కా ఇల్లు ఉన్నవారికి నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పరిపాలనలో అధికారులు నామమాత్రంగా తయారయ్యారని అన్నారు. అధికారులు పారదర్శకంగా పనిచేసే అవకాశం మిగతా 3లో





## జ్వరాలు రాకుండా చర్యలు చేపట్టాలి

### -మందుల రాజేంద్రప్రసాద్

**టీ మీడియా ,జులై 28 ,పాలేరు ప్రతినిధి:** తిరుమలయపాలెం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వర్షాకాలం మొదలై పంటలకు సాగు చేసుకుంటున్న సమయంలో ఎరువుల దొరకక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వమే నేరుగా యూరియా ఇతర ఎరువులను సొసైటీల ద్వారా రైతాంగానికి అందించాలని ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రైవేటు దళారులు ఎక్కువై అధిక రేట్లకు యూరియాను అమ్మకం చేస్తున్నారని వారిని తక్షణమే నియంత్రించి రైతులకు సరిపడా ఎరువుల బస్తాలు అందించాలని కోరినారు గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి డెంగు మలేరియా విష జ్వరాలు మండలంలో ఎక్కువగా వస్తున్నాయి ప్రతి గ్రామంలో ఫాగింగ్,బ్లీచింగ్, హెల్త్ క్యాంపులు నిర్వహించి విష జ్వరాలు రాకుండా అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండలంలో చెరువులపై అలుగులను నిర్మించాలని గతంలో కోరినాము మరియు రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, పోలిపొంగు నాగయ్య, వెంకటేశ్వర్లు, పెంటయ్య, షబ్బీర్ ,మల్సూర్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## పోడుపై హక్కు కల్పించండి.

### -పెట్టిన కేసులు కేసు ఎత్తివేయాలి

### -గ్రీవెన్స్‌లో ప్రజాసంఘాల వినతి పత్రం

**టీ మీడియా,జులై28,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలం మాణిక్యారం ఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడుదారులకు హక్కులు కల్పించటంతో పాటు వారిపై ఫారెస్టు అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో అధికారులను కోరారు. సోమవారం సింగరేణి మండల కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే వ్యవసాయకార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడుదారులు వినతిపత్రం అందజేశారు. ప్లాంటేషన్ వేయటానికి తమ పోడును ప్రత్యామ్నాయం చూపుతామని తీసుకున్నారని మూడేండ్లు వేచిచూచిన ప్రత్యామ్నాయంగా పోడు ఇవ్వలేదని వినతిలో తెలిపారు. తమ పోడు తామే సాగు చేసుకుంటుండగా సాగుదారులు, ప్రజాసంఘాల నాయకులపై ఫారెస్టు అధికారులు పిర్యాదు చేయగా దానిపై ఎలాంటి విచారణ చేయకుండా కేసు నమోదు చేసినట్లు వినతిలో తెలిపారు. పోడుదారులు పెట్టిన కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పోడు సాగే జీవనాధారంగా జీవిస్తున్న పోడుదారులకు న్యాయం చేయాలనికోరారు. డిప్యూటీ తహసీల్ధార్‌కు వినతిపత్రం అందించిన వారిలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాశ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, పోడుదారులు కరపటి అరుణ, సీహెచ్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ..

**టి మీడియా, జూలై 28,తాడ్వాయి** :ములుగు జిల్లా థర్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పటేల్ తల్లి ఎల్లమ్మ మృతి చెందింది. వారి నివాసానికి సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి లు వెళ్లి ఎల్లమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్లమ్మ చాలా మంచివారని వారు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఎల్లమ్మ వారి కుటుంబం ఆదర్శ భావాల గల కుటుంబమని కొనియాడారు.



# ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

**టి మీడియా, జూలై 28,కోదాడ:**
కోదాడ నియోజకవర్గం గంజాయి రవాణాకు, కల్తీ మద్యానికి అడ్డగా మారిందని.. దేవాలయాలు, మసీదు, ఇళ్ల మధ్యలోనే బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, అక్రమార్కులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎస్.కె నయీమ్ డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సైతం యువత గంజాయి వినియోగం పెరిగిందన్నారు. కోదాడ పట్టణంతో పాటు గ్రామాల్లో వందల బెల్ట్ షాపులు వెలిశాయని, అయినా ఎక్సైజ్ పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. చివరకు దేవాలయాలు, మసీదులు, పాఠశాలల సమీపంలోనే బెల్ట్ షాపులు నిర్వహిస్తుండటం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. వీటిని నిలువరించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని, ఇప్పటికైనా చర్యలు తీసుకుపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.నియోజకవర్గంలో కల్తి మద్యాన్ని విక్రయించిన షాపులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులు నడుస్తున్నప్పటికీ మామూళ్లకు అలవాటు పడిన పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మేళ్లచెరువు మండలం రామాపురంలో తయారవుతున్న కల్తీ మద్యం వెనుక పెద్దల హస్తం ఉందని, తక్షణమే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. అనంతరం ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో నాయకులు పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, ఉపేందర్ గౌడ్, మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, ఆరిఫ్, అబ్దుల్, అలీమ్, నరసయ్య, వెంకటనారాయణ, శ్రీను, రవికుమార్, సోమేశ్, గోపాలకృష్ణ యాదవ్, బడేమియా, నిస్సార్ పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని పర్యటన



**టి మీడియా, జూలై 28,ఖమ్మం:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఈనెల 29వ తేదీన ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పర్యటనకు వస్తున్నారు. బీజేపీ అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రామచందర్ రావు జిల్లాల పర్యటన చేస్తున్నారు. ఇప్పటికే నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఆయన పర్యటించారు. ఇందులో భాగంగానే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల పర్యటనకు మంగళవారం వస్తున్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఆయన జనసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఖమ్మంలో మేధావులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఖమ్మం జిల్లాలో రామచందర్ రావు పర్యటిస్తారు. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, అక్కడి నుంచి హబూబాబాద్ జిల్లా పర్యటనకు వెడతారు.

## నిండు కుండలా నాగార్జున సాగర్..

### -గేట్లు ఎత్తనున్న అధికారులు



**టి మీడియా, జూలై 28,నల్లగొండ:** ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండా మారింది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది.ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యాంలోకి జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1.27 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.4 అడుగులకు చేరింది. అలాగే పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 201.12 టీఎంసీలు నీరు ఉంది.

## ద్విచక్ర వాహన దొంగకు దేహశుద్ధి

### పోలీసులకు అప్పగింత



**టి మీడియా, జూలై 28, పినపాక ప్రతినిధి:**
బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ లో సోమవారం పట్టపగలు జనం తిరుగుతున్న సమయంలో ఓ టక్కరి దొంగ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి తీసుకొని పోతున్న క్రమంలో గ్రామస్తులు పట్టుకుని, స్తంభానికి కట్టివేసి దేహశుద్ధి చేశారు. అనంతరం బూర్గంపాడు పోలీసులకు సమాచారం అందజేసి దొంగను అప్పగించారు. గతంలో సారపాక గ్రామపంచాయతీలో ఎన్నో వాహనాలు,ట్రాక్టర్ల బ్యాటరీలు,సెల్ ఫోన్లు పలు పనిముట్లు చోరీకి గురైన సంగతి పాఠకులకు విదితమే. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి సారపాక ప్రగతి విద్యానికేతన్ ఏరియా కు చెందిన రంజిత్ గా అనుమానిస్తున్నారు.



## వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు

**టి మీడియా, జూలై 28, పినపాక ప్రతినిధి:**మావోయిస్టు సంస్కరణవారోత్సవాలు సోమవారం నుండి ఆగష్టు 3 వరకు జరుగనున్న నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అశ్వాపురం మండలంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానం ఉన్న వాహనాలను సీజ్ చేసి అందులో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులుగా తేలే రాకేష్

### - రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో ఏకగ్రీవ ఎన్నిక



**టి మీడియా,జులై 28,ఖమ్మం బ్యూరో:**
ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ఖమ్మం జిల్లాకు చెందిన తేలే రాకేష్హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

తేలే రాకేష్ ఖమ్మం నగరంలో ప్రగతిశీల యువజన సంఘం ఉద్యమ ప్రస్థానాన్ని 2014లో ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ 2016లో నగర కోశాధికారిగా, డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ, ఉద్యమ అవసరాల రీత్యా కామేపల్లి ప్రాంతానికి వెళ్లడం జరిగింది. తర్వాత 2021 లో జిల్లా కార్యదర్శిగా, 2022లో ఆర్మూర్ లో జరిగిన జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 2023 అక్టోబర్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసి, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిక్కుల భరత్ రాష్ట్ర నాయకులుగా ప్రేమ్ సింగ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం యువతను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాయి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల ఉద్యోగాలు అందించి నిరుద్యోగం లేకుండా చేస్తామని ప్రకటన కేవలం నోటి మాటలకు ప్రకటనలకే పరిమితమైంది తప్ప ఆచరణలో లేదని తెలిపారు. తక్షణమే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని లేని పక్షంలో ప్రగశీల యువజన సంఘం నిరుద్యోగ సమస్య పరిష్కారానికై పోరాటాలు విస్తృతం చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలకు అలవాటు చేసి వారి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. తక్షణమే మత్తు పదార్థాల అరికట్టి మత్తు పదార్థాలు పంపిణీ చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. దేశంలో యువత ప్రశ్నించే తత్వాన్ని పెంచడం కోసం పాలకవర్గాలు అనుసరిస్తున్న యువత వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాల రూపకల్పన చేస్తామన్నారు.



## నగర రేషన్ డీలర్ల సమావేశం

**టీ మీడియా ,జులై 28 ,ఖమ్మం :**

నగర రేషన్ డీలర్ల సమావేశం గోళ్ళ మురళి అధ్యక్షతన స్థానిక ముస్తాఫ్ నగర్ నందు మినీ ఫంక్షన్ హాల్ లో జరిగినది ఈ సమావేశానికి ఖమ్మం నగర రేషన్ డీలర్లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా గౌరవేతనం, మరియు కమిషన్ పెంపుదల చేయాలని అన్ని వర్గాలకు సహాయం చేస్తూ ముఖ్య పాత్ర పోషిస్తున్నటువంటి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం తినిపిస్తున్నటువంటి రేషన్ డీలర్లు గతి అధోగతైందని వాపోయారు ఐదు నెలల నుండి కమిషన్లు రాక డీలర్ల కుటుంబాలు ఆర్థిక పరిస్థితుల్లో కూరుకుపోయి కొట్టుమిట్టాడుతున్నారు. అయినా ఈ ప్రభుత్వం స్పందించట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రతినెల బియ్యం అమ్మకం జరిగిన వెంటనే ప్రతి నెల కమిషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు వాకధాని శ్రీనివాసరావు, వై ఉమా రాణి, గోళ్ళ మురళి, రత్నాకరం సాయి కృష్ణ, మోటమర్రి చంద్రశేఖర రావు, ఎస్ కే జానీ మియా, ఎస్కే బిక్కన్ సాహెబ్, ఎస్ హేమలత మహేష్, తదితరులు పాల్గొని ప్రసంగించగా లెగిసెట్టి వెంకటేశ్వర్లు, యక్కల సుధాకర్ రావు, జీజే శేఖర్ బాబు, ఎస్.కె ఉస్మాన్ భాయ్, ఎస్ కే జానీ మియా, నగర డీలర్లు తదితరులు పాల్గొన్నారు !




# నియోజకవర్గంలో 4500 కొత్తరేషన్ కార్డులు అందిస్తున్నాం

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**టీ మీడియా,జులై28, కొత్తగూడెం**

ఎన్నికల హామీ మేరకు తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నం బియ్యం పంపిణీ పథకం అమలు చేయడాన్ని హర్షిస్తున్నామని, సన్నబియ్యం నాణ్యతను మరింత పెంచి పెదలు కడుపునిండా తిండి తినేలా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు సంబందించిన లబ్దిదారులకు వారికి మంజూరైన తెల్ల రేషన్ కార్డులకు సోమవారం వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో లబ్దిదారులకు అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, కొత్త రేషన్ కార్డుల జారీతో చేతులు దులుపుకుంటే సరిపోదని, తక్షణమే బియ్యం కేటాయింపు జరగాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మంది కుటుంబ సభ్యుల చేర్పింపుతో 4500 కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందిస్తున్నామని, ఇప్పటి వరకు పాత రేషన్ కార్డుల్లో 8000 మంది చేర్పింపు జారింది తెలిపారు. కార్డుల ప్రక్రియ నిత్య ప్రక్రియలా కొనసాగేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన ప్రతి పెద్దకుంటుంబాని అందేలా చొరవతీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా పౌర సరఫరాల అధికారిణి రుక్మిణి, చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్లు రామకృష్ణ, కృష్ణ ప్రసాద్, శిరీష, ఎంపిడివోలు శు భాసీని, భారతి, అంకుబాబు, మండే వీర హన్మంతరావు, నాయకులు ఎస్‌కె.సాబీర్ పాషా, దస్రు, కుమారి హన్మంతరావు, వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు.

# ప్రమాదాల బారిన పడకుండా ప్ర అవగాహన

### ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏఎస్పీ

**టీ మీడియా ,జులై 28 ,భద్రాచలం:** ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి ఏఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఏఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్ధులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ విధులే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో




వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీ గారితో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారుఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## మొండికుంటలో క్షయ వ్యాధి పరీక్షలు

**- నమూనాలు సేకరించిన వైద్య సిబ్బంది**

**టీ మీడియా,జులై28,అశ్వాపురం:**టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యా%శీ%పెన్ లో భాగంగా సోమవారం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మ్నొండికుంట సబ్ సెంటర్ లో 53 మంది అనుమానితులకు ఎక్సరేలు, 18 మంది తెమడ శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా టిబి సూపర్ వైజర్ ప్రజలకు క్షయ వ్యాధి లక్షణాలు వివరించారు. రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినపుడు తెమడలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స రే పరీక్ష చేయించుకోవాలని, టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడే సమయంలో నెలకు 1000 రూపాయలు పోషణ భత్యం నిమిత్తం క్షయ పోషణ యోజన పథకం ద్వారా అందజేస్తారని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ ఎం రాజు, టిబి, హెచ్ ఐ వి కోఆర్డినేటర్ ఎస్ బాబురావు, జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శిరీష, ఏఎన్ఎం లు ఇసంపల్లి దేవి, బి నాగమణి, పి లలిత కుమారి,బి పూర్ణ, ఆశా వర్కర్స్ పి లక్ష్మి, ఎం కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ద్వారా భవిష్యత్తు నిర్మించుకోండి

- జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్
- ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక ఆవిష్కరణ

**టీ మీడియా,జులై28, పాల్వంచ**

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల కారణంగా పాఠశాల స్థాయిలోనే చదువును మానివేసిన వారికి లేదా పదో తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొనసాగించలేకపోయిన వారికి తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) మళ్లీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోందని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వారు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విధానంలో చేరినవారు తమ ఉపాధి మార్గాలను వదులుకోకుండా ఖాళీ సమయాల్లో పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తూ, పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రామాణికమైన విద్యార్హతను పొందవచ్చు అని తెలిపారు. రెగ్యులర్ పాఠశాలలలో చదివినవారి సర్టిఫికెట్లతో సమానమైన గుర్తింపు ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కలిగి ఉంటాయని అన్నారు. ఓపెన్ విధానంలో కేవలం ఐదు సబ్జెక్టులతో పదోతరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించవచ్చు అని, ఇంటర్మీడియట్‌ను ఒకే సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశమూ ఉంటుందన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఓపెన్ స్కూల్ కేంద్రాల ద్వారా ఉచితంగా అందజేస్తారని తెలియజేశారు. ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు 2025 ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండినవారు పదోతరగతికి అర్హులు కాగా, 15 సంవత్సరాలు వయస్సు నిండినవారు, పదోతరగతి ఉత్తీర్ణులైనవారు ఇంటర్మీడియట్‌కు అర్హులు. వయస్సు ధృవీకరణ పత్రంగా టీసీ, రేషన్ కార్డు లేదా సంబంధిత అధికారులిచ్చిన పుట్టినతేదీ ధృవీకరణ పత్రం సరిపోతుందని తెలిపారు. అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులు 31 జూలై 2025 లోపు స్వీకరించబడతాయన్నారు. 01 ఆగస్టు 2025 నుండి 28 ఆగస్టు 2025 వరకు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.



## క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

### ప్రజల భద్రతే తమ ముఖ్య ఉద్దేశం

**టీ మీడియా,జులై28,మహబూబాబాద్:**

టౌన్ పోలీస్ స్టేషన్లో ఆటోలపై మరియు వాహనాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డి టి ఓ జైపాల్ రెడ్డి మరియు టౌన్ ఇన్చార్జ్ సిఐ సదయ్య, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, టౌన్ ఎస్ఐ ప్రశాంత్ మరియు అశోక్ పాల్గొనడం జరిగింది డిటిఓ మరియు సిఐ మాట్లాడుతూ ఆటోలపై మరియు పబ్లిక్ భద్రత పై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పి ఆదేశాల మేరకు క్యూఆర్ కోడ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యూఆర్ కోడ్ వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయని అదేవిధంగా ఆటో డ్రైవర్లకు స్వతహాగా రిజిస్ట్రేషన్ తరహాలో క్యూఆర్ కోడ్ ప్రతి ఒక్క ఆటో పై ఉండే విధంగా ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ చర్యలు తీసుకోవాలని ఆ క్యూఆర్ కోడ్ ద్వారా ఆ బండి ఎక్కడ ఉన్నా అది లొకేషన్ చూసుకోవచ్చని ఆటోకు ప్రమాదవశాస్తు ఏమైనా జరిగితే ఆటోడ్రైవర్ కి భద్రత రిత్యా లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ కూడా ఉంటుందని ప్రజలకు మరియు ఆటో వారికి అనుసంధానంగా ఈ క్యూఆర్ కోడ్లు ఉపయోగపడుతుందని అత్యవసర సమయంలో క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేస్తే కావలసిన సమాచారం చూసుకునే విధంగా దీనిని తయారు చేయడం జరిగినదని ఆటోలున్న ప్రతి ఒక్కరూ ఈ క్యూఆర్ కోడ్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే బాగుంటుంది అనే ఉద్దేశంతో ఈరోజు టౌన్ పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తోటి సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల అనర్హులను తొలగించండి

లేకుండా పోయిందని అన్నారు. మా ప్రభుత్వం గుడ్డిగా అనర్హులను ఎంపిక చేస్తుంది. ప్రజల మాత్రం అనర్హులను గుర్తించి ఫిర్యాదు చేయాలని తెలియజేయడం సిగ్గుచేటని అన్నారు. అన్ని వైపులా విచారణ జరిపి ఇల్లు మంజూరు చేయాల్సిన ప్రభుత్వం. ఇందిరమ్మ కమిటీల పేరుతో అవినీతికి పాల్పడుతున్న నాయకుల చేతిలో ఎంపికలో పెట్టి ఏమీ తెలియనట్టు అనర్హులుంటే తెలియజేయుండని మాట్లాడడం ఏంటది ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ కమిటీల ఎంపిక వల్ల అర్హులకు మొండి చేయి మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాడు గ్రామ సిపిఎం నాయకులు బాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య పడిత్యాలాలు వైకుంటపు వెంకటేశ్వరరావు ఎలిజాల గోపి తేజవత్ వజ్రమ్మ దొండపాటి గోపి ఇతరులు పాల్గొన్నారు.

### షటిల్ ఆడుతూ..

పోయింది.నాగోల్ స్టేడియంలో షటిల్ ఆడుతుండగా ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు రాకేష్ అనే యువకుడు. వెంటనే స్పందించిన అక్కడున్న యువకులు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. మృతుడు ఖమ్మం జిల్లా తల్లాడ మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు కుమారుడు గుండ్ల రాకేష్(25) గా గుర్తించారు. రాకేష్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. కొడుకు మృతితో కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.